ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 08, జూలై 2023

## పటేల్‌బాడలో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాదయాత్ర

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** అంబర్ పేట డివిజన్ పటేల్ బాడాలో లోకల్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఇయ్యాల పాదయాత్ర నిర్వహించారు. అక్కడ ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ని పరిశీలించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..ఇటీవల పటేల్ బాడ నుండి ప్రేమ్ నగర్ వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన రహదారి మధ్యలో నీళ్లు నిలిచిపోతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కార్పొరేటర్ వెంట



ఈఈ పేర్రాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, జమీల్, సంతోష్ చారి తదితరులు ఉన్నారు.



**బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు**
**కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన కేసీఆర్**

2



**హైదరాబాద్‌ల బద్రీనాథుడు..**
**భక్తులతో కళకళలాడుతున్న కొత్త ఆలయం..**

2




**ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్..**
**ఆ రైళ్లలో టికెట్‌పై 25శాతం రాయితీ..!**

2

### చత్తీస్‌గఢ్ టూ రాజస్థాన్ వయా తెలంగాణ..

# ప్రధాని మోదీ వరంగల్ టూర్ ఫుల్ సక్సెస్.. బీజేపీలో జోష్



**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, జూలై 8:** ఉత్తర్ ప్రదేశ్ మినహా బీజేపీ అధికారంలో లేని మూడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా ఆయన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారు. నిన్న శుక్రవారం చత్తీస్‌గఢ్ వెళ్లిన ఆయన అక్కడ రూ. 7,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చత్తీస్‌గఢ్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పూర్ వెళ్లిన ఆయన అక్కడ రెండు వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవం సహా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇయ్యా ల తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల పర్యటన చేపట్టిన ఆయన ఉదయం వరంగల్ చేరుకున్నారు. కాజీపేటలో రైల్వే వ్యాగన్ల తయారీ ఫ్యాక్టరీకి భూమిపూజతో పాటు పలు ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. తెలంగాణ పర్యటనను మధ్యాహ్నంతో ముగించుకుని నేరుగా రాజస్థాన్ వెళ్లి పోయారు....



**తొలిసారి అవినీతి కోసం రెండు రాష్ట్రాలు కలిసి పని చేస్తున్నాయి: ప్రధాని మోదీ**


కేసీఆర్ సర్కారు అవినీతి ఢిల్లీ వరకు పాకిందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వరంగల్‌లో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. "కేంద్రం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతుంటే.. రాష్ట్రం ఏం చేస్తోంది? అభివృద్ధి కోసం కొన్ని రాష్ట్రాలు కలిసి పని చేస్తుంటాయి. తొలిసారి అవినీతి కోసం తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాలు కలిసి పని చేయడం దౌర్భాగ్యం" అని మండిపడ్డారు. ఇలాంటి అవినీతి చూసేందుకేనా.. యువత ఆత్మబలిదానాలు చేసిందని ప్రశ్నించారు."అవినీతి ఆరోపణల నుంచి డైవర్ట్ చేసేందుకు కేసీఆర్ సర్కారు కొత్త వ్యూహాలను పన్నుతోంది. వీటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. కుటుంబ పార్టీల వలలో తెలంగాణ కూరుకుపోయింది. కేసీఆర్ కుటుంబ అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయి. దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కొత్త నాటకాలకు తెర లేపారు" అని మోదీ ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కేసీఆర్ సర్కారు పనిగా పెట్టుకుందని మోదీ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని మండిపడ్డారు. లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి.. టీఎస్‌పీఎస్‌సీ స్కామ్ ద్వారా మోసం చేశారని ఆరోపించారు.

**వరంగల్ మాకు అప్పటి నుంచే కంచుకోట: ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు**

ఓ బీజేపీ కార్యకర్తగా ప్రజల మధ్యకు వచ్చానని ప్రధాని మోదీ అన్నారు. పౌరుషానికి వరంగల్ నగరం ప్రతీక అని చెప్పారు. వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బీజేపీ విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగించారు.జన్ సంఘ్ సమయం నుంచే వరంగల్ తమకు కంచుకోట అని ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

దేశంలో బీజేపీకి కేవలం 2 ఎంపీ సీట్లు మాత్రమే ఉన్నప్పుడు.. అందులో హనుమకొండ నుంచి గెలిచిన చందుపట్ల జంగారెడ్డి ఒకరని గతాన్ని గుర్తు చేసుకున్నారు.2021 మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కేవలం ట్రైలరే చూపించిందని అన్నారు.

తెలంగాణ అభివృద్ధే తమ లక్ష్యమని చెప్పారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర ఎంతో కీలకమని, మేడిన్ ఇండియాకు తెలంగాణ ఎంతో సాకారం అందించిందని అన్నారు.



## ఉదయం 9.20 గంటలకు హైదరాబాద్ హకీంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని

### స్వాగతం పలికిన గవర్నర్, కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూలై 8:** ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ కు చేరుకున్నారు. ఉదయం 9.20 గంటలకు ఆయన ఢిల్లీ నుంచి హైదరాబాద్ లోని హకీంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. షెడ్యూల్ టైమ్ కంటే 10 నిమిషాల ముందే ఆయన హైదరాబాద్ లో ల్యాండ్ కావడం గమనార్హం. ఎయిర్ పోర్టులో ప్రధానికి గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా వరంగల్ కు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ లో బయల్దేరారు. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ను మరో రెండు హెలికాప్టర్లు అనుసరించాయి. కాసేపటి క్రితం ఆయన వరంగల్ మామునూరులోని ఎయిర్ స్ట్రిప్ లో ల్యాండ్ అయ్యారు. వరంగల్ లో తొలుత ఆయన భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చేరుకున్నారు. అక్కడ రూ. 6,100 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. వీటిలో కాజీపేటలో నిర్మించనున్న వ్యాగన్ తయారీ పరిశ్రమ, వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి విస్తరణ పనులు, జగిత్యాల - కరీంనగర్ - వరంగల్ ఇంటర్ కారిడార్ పనులు ఉన్నాయి.

అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. వేదికపై మోదీతో పాటు గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, సీఎం కేసీఆర్ సహా 8 మంది మాత్రమే కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు మోదీ పర్యటనకు ముఖ్యమంత్రి కేసీఆర్ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే....

## మోదీ కార్యక్రమాన్ని ఎందుకు బహిష్కరించారో బీఆర్ఎస్ నేతలే చెప్పాలి: కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, జూలై 8:** ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ సభలో తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ప్రసంగిం చారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి.... ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. నీతి, నిజాయతీతో పనిచేస్తున్న వ్యక్తి మోదీ అని పేర్కొన్నారు.ఇవాళ్టి ప్రధాని కార్యక్రమాన్ని బీఆర్ఎస్ బహిష్కరించిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఎందుకు బహిష్కరించారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని నిలదీశారు. రైల్వే ఫ్యాక్టరీతో ఉద్యోగాలు ఇస్తున్నందుకు బహిష్కరించారా? ఎరువుల ఫ్యాక్టరీ పెడుతున్నందుకు బహిష్కరించారా?అని ప్రశ్నాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలే బహిష్కరిస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.




## మాది తెలంగాణ కుటుంబ పార్టీ: మోదీకి కేటీఆర్ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, జూలై 8 :** 9 ఏళ్లలో యువత కోసం చేసిన ఒక్క మంచిపనైనా ప్రజలకు చెప్పి ఉంటే బాగుండేదని ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రధాని చేసిన విమర్శలపై ఆయన దీటుగా స్పందించారు. "కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర ప్రజల 45 ఏళ్ల కల. గుజరాత్‌కు ప్రధాని రూ.20వేల కోట్లతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ ఇచ్చారు. ఇక్కడ రూ.520 కోట్లతో రైల్వే వ్యాగన్ రిపేర్ షాప్ పెట్టడం రాష్ట్ర ప్రజలను అవమానించడమే అవుతుంది" అని కేటీఆర్ అన్నారు.
దేశ చరిత్రలోకే అత్యధిక నిరుద్యోగం సృష్టించిన విఫల ప్రధాని మోదీ అని మండిపడ్డారు. కేంద్రం పరిధిలో 16 లక్షల ఖాళీలను మోదీ భర్తీ చేయలేదని, తెలంగాణలో 2.20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను నింపిన తమపై విమర్శలు చేస్తున్నారని విమర్శలు చేశారు.



## కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే బండి సంజయ్‌ని తప్పించారు: వీహెచ్

**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, జూలై 8:** బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒక్కటేనని కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంత రావు శనివారం ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడనే బీజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ని తప్పించారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్లుగా బీఆర్ఎస్ కచ్చితంగా బీజేపీకి బీ-టీమ్ అన్నారు. బీఆర్ఎస్ పేరు మార్చి ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ఓబీసీల ఐక్య వేదిక సమావేశంలో వీహెచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టుకు మోదీ ఎందుకు జాతీయ హోదా ఇవ్వలేదని నిలదీశారు. దేశంలో ఇప్పుడు రాహుల్ గాంధీ హవా నడుస్తోందని, ప్రజల్లో రాహుల్ క్రేజ్ పెరిగిందన్నారు.





## స్వదేశానికి తిరిగొచ్చిన వినోద్ కుమార్

### స్వాగతం పలికిన బీఆర్ఎస్ నేత పులిజాల గెల్వయ్య

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** వ్యవసాయ పరిశోధనల నిమిత్తం దక్షిణ కొరియాతో పాటు పలు దేశాలు పర్యటించి తిరిగి స్వదేశానికి వచ్చిన సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ అంబర్ పేట బీఆర్ఎస్ సీనియర్ నేత ఇయ్యాల మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. బీ ఆర్ టీ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు రూప్ సింగ్ , రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల మారయ్య, దానకర్ణచారి, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు శివశంకర్, శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** ఇటీవల అనారోగ్యానికి గురై ఓ దవాఖానల చికిత్స పొందిర గోల్నాకకు చెందిన లక్ష్మినారాయణకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60 వేల విలువగల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



స్ట్రీట్ నంబర్ 3లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు

### కాచిగూడ డివిజన్‌లో

## ఎమ్మెల్యే కాలేరు మార్నింగ్ వాక్..

### సమస్యలేమైనా ఉన్నాయా అంటూ స్థానికులతో మాటా మంతీ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** కాచిగూడ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మార్నింగ్ వాక్‌లో భాగంగా పర్యటించారు. స్ట్రీట్ నెంబర్ 3, రెడ్డి హాస్టల్ లేన్ తదితర ప్రాంతాల్లో కలియదిరుగుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి స్థానికులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆయా ప్రాంతాల కాలనీ వాసులు పాల్గొన్నారు.



రెడ్డి హాస్టల్ వద్ద స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు

## రేపు అంబర్‌పేట డివిజన్ వంజరి సంఘం కార్యవర్గ సమావేశం

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 8:** అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం కార్యవర్గ సమావేశం రేపు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు న్యూ పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించే సమావేశానికి ప్రతి ఒక సభ్యుడు హాజరు కావాలని ఆయన కోరారు.

ఇయ్యాల్టి NEWS Local 2 Global

https://epaper.eyyaltynews.com/

జనరల్ న్యూస్

శనివారం 08, జూలై 2023

02

# రేపే లష్కర్ బోనాలు ... తొలి బోనం

## సమర్పించనున్న మంత్రి తలసాని



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు ఆదివారం లష్కర్ బోనాలు సందర్భంగా ఏర్పాట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. ఆలయ పరిస ప్రాంతాలలో తిరుగుతూ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేస్తూ వస్తుందని అన్నారు. రేపు ఉదయం 4 గంటలకు అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని జాగ్రత్తలు సక్రమంగా ఉన్నాయా అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికిన కేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:**
ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సమయంలోనే పలువురు నేతలు







అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మహారాష్ట్రకు చెందిన నేతలు బీఆర్ఎస్ భవన్ లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత కొంతకాలం నుంచి మహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం మహారాష్ట్రకు చెందిన బీజేపీ, ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 200 నుంచి 300 మంది నేతలు, కార్యకర్తలు పలువురు హైదరాబాద్ లోని బీఆర్ఎస్ భవన్ లో పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ స్వయంగా కండువా కప్పి వారిని బీఆర్ఎస్ లోకి సాదర స్వాగతం పలికారు.పుట్టిన గడ్డ తెలంగాణ అయితే పెంచిన తల్లి మహారాష్ట్ర అన్నారు ఓ నేత దశరథ్ . షోలాపూర్ లో చాలా వరకు తెలుగు వారు ఉంటారని చెప్పారు. మహారాష్ట్రలో బాంబే, షోలాపూర్, పుణే లాంటి నగరాలలో బీఆర్ఎస్ ట్రెండ్ మొదలైందన్నారు. కొన్ని నెలల కిందట మీతో సమావేశం అయినప్పుడు బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. గతంలో తన తండ్రి బీజేపీ తరఫున ఓసారి ఎమ్మెల్యే, 2 పర్యాయాలు ఎంపీగా చేశారని గుర్తుచేశారు దశరథ్. 4 నెలల కిందట నేను బీఆర్ఎస్ లో చేరతానని భావించలేదు. కానీ ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీ పరిస్థితి మారిపోయిందన్నారు.

# నేను రిటైర్ అవను..

## అజిత్‌పవార్ వ్యాఖ్యలకు శరద్‌పవార్ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, జూలై 8:**
తన చిన్నాన్నకు 82 ఏళ్ల వయసొచ్చిన ఇంకా రాజకీయాల్లోంచి రిటైర్ అవడంలేదంటూ శరద్‌పవార్ అన్న కొడుకు అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలకు సీనియర్ పవార్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రజలకు సేవ చేసే విషయంలో తాను 'టైర్ అవను, రిటైర్ అవను' (అలసిపోను, విరమించను) అంటూ





గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తుచేశారు.'మొరార్జీ దేశాయ్ ఎన్నేళ్లకు ప్రధానమంత్రి అయ్యాడో తెలుసా..?' అని ప్రశ్నించారు. కానీ, తాను ప్రధానమంత్రిని కావాలనో, మంత్రిని కావాలనో ఆశపడటం లేదని, చేతనైనన్ని రోజులు ప్రజలకు సేవ చేయాలని అనుకుంటున్నానని చెప్పారు. శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని చీల్చి ఏక్‌నాథ్ షిండే సర్కారులో చేరిన తర్వాత ఎన్సీపీ అధ్యక్షుడి వయసు గురించి అజిత్‌పవార్ కామెంట్ చేశాడు.ప్రభుత్వ ఉద్యోగులు 60 ఏళ్లకు రిటైర్ అవుతారని, రాజకీయ నాయకులకు కూడా ఒక రిటైర్‌మెంట్ ఏజ్ ఉంటుందని అజిత్‌పవార్ వ్యాఖ్యానించాడు. బీజేపీలో 75 ఏళ్లు వచ్చిన తర్వాత క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుని యువతకు అవకాశం ఇస్తారని అన్నారు. కానీ, తన బాబాయ్ శరద్‌పవార్ మాత్రం 82 ఏళ్లు వచ్చినా రిటైర్‌మెంట్ తీసుకోవడంలేదని, ఇప్పటికైనా ఆయన రిటైర్ అవ్వాలని సూచించారు. ఈ వ్యాఖ్యలకు శరద్‌పవార్ తాజాగా కౌంటర్ ఇచ్చారు.

# హైదరాబాద్‌ల బద్రీనాథుడు..

## భక్తులతో కళకళలాడుతున్న కొత్త ఆలయం..






**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:**
చాలామందికి బద్రీనాథ్ వెళ్లాలని ఉంటుంది. కానీ వయసు సహకరించక, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా వెళ్లలేకపోతున్నారు. అలంటి వారికోసం ఆ బద్రినాథుడు హైదరాబాద్‌కు వచ్చేశారు. అదేంటిని అనుకుంటున్నారా.! ఇప్పుడు హైదరాబాద్ ప్రాంతంలో నూతన బద్రీనాథ్ ఆలయం నిర్మించారు.ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందిన అసలు ఆలయానికి ప్రతిరూపంగా ఈ బద్రీనాథ్ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం హైదరాబాద్ నుంచి 40 కి.మీ దూరంలో మేడ్చల్ జిల్లా, బండమైలారం అనే చిన్న గ్రామంలో ఉంది. ఈ ఆలయాన్ని దక్షిణ్ కే బద్రీనాథ్ అని పిలుస్తున్నారు.ఈ ఆలయంలో గురువారం నుంచి బద్రీ నారాయణుడు పూజలు అందుకుంటున్నారు. ఈ ఆలయంలో బద్రీనాథ్ క్షేత్రంలో చేసే పూజ విధానాన్ని అవలంబిస్తారు. దాదాపు 30,000 మంది సభ్యులతో ఉత్తరాఖండ్ కళ్యాణకారి సంస్థ ఈ ఆలయాన్ని 1,550 చదరపు గజాలలో నిర్మించింది. ఈ ఆలయ నిర్మాణం కోసం విరాళాల ద్వారా దాదాపు కోటి రూపాయలు స్వీకరించినట్లు సభ్యులు తెలిపారు.ఈ ఆలయంలోని ప్రతిమలు అసలు బద్రీనాథ్ ఆలయంలో ఎలా ఉన్నాయో అలానే ప్రతిష్ఠించారు. అలాగే ఈ ఆలయంలో ఉన్న అఖండ దీపాన్ని బద్రీనాథ్ నుంచి తీసుకొని వచ్చారు. ఇంకా ఎందుకు ఆలస్యం ఈ వీక్ ఎండ్‌లో ఈ ఆలయాన్ని దర్శించుకోవడానికి సిద్ధం అవ్వండి.

### వైఎస్సార్ జయంతి.. ఇడుపులపాయలో రాజశేఖర్ రెడ్డికి

# వైఎస్ జగన్, విజయమ్మ నివాళులు

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 8:** తన తండ్రి, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.



ఇయ్యాల అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జగన్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ఇడుపులపాయ ఎస్టేట్‌కు చేరుకున్నారు. అక్కడ తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్‌కు నివాళులర్పించిన జగన్.. అనంతరం ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

### వైఎస్ జయంతిని స్మరిస్తూ

# రాహుల్ ట్వీట్

## వైఎస్‌ను గుండెల్లో పెట్టుకున్నందుకు థాంక్స్ చెప్పిన షర్మిల

**అమరావతి,ఇయ్యాల్టి న్యూస్, జూలై 8:**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా ఆయనను స్మరిస్తూ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయనకు నా నివాళులు.ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికత కలిగిన నాయకుడు.ఎప్పటికీ గుర్తుంచుకోదగిన వ్యక్తి' అని రాహుల్ ట్విటర్ వేదికగా తెలిపారు.దీనిపై వైఎస్సార్‌టీపీ అధినేత్రి,వైఎస్ కూతురు షర్మిల స్పందించారు.రాహుల్ కు ధన్యవాదాలు తెలిపారు.వైఎస్సార్‌ను గుండెలో పెట్టుకున్నందుకు థాంక్స్ చెప్పారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ మీ ఆప్యాయతతో కూడిన మాటల కు థాంక్యూ రాహుల్ గాంధీగారూ.మీ నాయకత్వంలో ఈ దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నమ్మి తెలుగు ప్రజల సేవలో మరణించిన నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వైఎస్సార్.ఆయన సంక్షేమాన్నే ప్రస్తుతం దేశమంతా అవలంబిస్తోంది.డాక్టర్ వైఎస్సార్ మీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచినందుకు ధన్యవాదాలు సర్ అని షర్మిల ట్విటర్ వేదికగా పేర్కొన్నారు.






# ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్..

## ఆ రైళ్లలో టికెట్‌పై 25శాతం రాయితీ..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** ప్రయాణికులకు భారతీయ రైల్వే బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. వందే భారత్ సహా పలు రైళ్లలోని ఏసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో ప్రయాణించే వారికి భారీ ఉపశమనం కలుగనున్నది. వందే భారత్ సహా అన్ని రైళ్లలో ఏసీ చైర్‌ర్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ ఛార్జీలను 25శాతం వరకు తగ్గించనున్నట్లు బోర్డు పేర్కొంది. గత 30 రోజుల్లో 50శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉన్న రైళ్లలో రాయితీ ఛార్జీల పథకాన్ని ప్రవేశపెట్టాలని రైల్వే బోర్డు జోన్లకు బోర్డు సూచించింది. ప్రాథమిక ఛార్జీపై గరిష్ఠంగా 25శాతం వరకు తగ్గింపు ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇతర ఛార్జీలు విధింపు ఉంటుందని పేర్కొంది. ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపింది. అయితే, ఇప్పటికే టిక్కెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు ఛార్జీల తగ్గింపు నేపథ్యంలో వాపస్ ఇవ్వబడదని స్పష్టం చేసింది.సెలవులు, పండుగ సమయంలో ప్రత్యేక రైళ్లలో ఈ పథకం వర్తించదని చెప్పింది. ఏసీ సిట్టింగ్ వసతి ఉన్న రైళ్లలో రాయితీ ఛార్జీల పథకాన్ని ప్రవేశపెట్టడానికి జోనల్ రైల్వేలకు అధికారాలను అప్పగించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. విస్టాడోమ్ కోచ్‌లతో సహా ఏసీ సౌకర్యం ఉన్న అన్ని రైళ్లలోని ఏసీ చైర్‌కాన్, ఎగ్జిక్యూటివ్ తరగతులకు ఈ పథకం వర్తించనున్నది. రాయితీ ప్రైమరీ ఛార్జీపై గరిష్ఠంగా 25శాతం వరకు ఉంటుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీ, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీ, జీఎస్టీ తదితర ఛార్జీలు అదనంగా ఉంటాయి. తత్కాల్ కోటాపై రాయితీ ఉండదని, ఫస్ట్ చార్ట్ ప్రకటించే వరకు, కరెంట్ బుకింగ్ సమయంలో బుక్ చేసుకున్న టికెట్లకు తగ్గింపు ఉంటుందని పేర్కొంది. ఆన్‌బోర్డ్‌లో టీటీఈ ద్వారా జారీ చేసే టికెట్‌పై సైతం డిస్కౌంట్ పొందవచ్చని తెలిపింది.

### చికెన్ ప్రియులకు గుడ్ న్యూస్..

# భారీగా తగ్గిన రేట్లు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 8:** తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల చికెన్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. దీంతో సామాన్య ప్రజలు తినాలంటేనే ఒకటికి రెండు సార్లు ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు ఎండలు పెరగడం, మరోవైపు



కోళ్లకు వేసే దాణ రేట్లు పెరగడంతో చికెన్ ధరలు పెరిగాయి. భారీగా నమోదైన ఉష్ణోగ్రతల కారణంగా ఫారంలోని కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోవడంతో ఉత్పత్తి తగ్గి.. డిమాండ్ పెరగడంతో కిలో చికెన్ రూ.330 నుంచి రూ.350 వరకు చేరింది.అయితే, ఉష్ణోగ్రతలు తగ్గడం, వర్షాకాలం ప్రారంభం కావడంతో పెరిగిన చికెన్ ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఫామ్‌గేట్ చికెన్ ధరలు ఒక్కసారిగా పడిపోవడాన్ని చికెన్ ప్రేమికులు స్వాగతిస్తున్నారు. డిమాండ్ ఒక్కసారిగా పడిపోవడంతో గత ఐదు రోజుల్లో చికెన్ ధర 15% వరకు పడిపోయిందని వ్యాపారులు వెల్లడించారు. మే 2023లో చికెన్ ధరలు ఆల్ టైమ్ హై మార్క్‌కి చేరుకున్నాయి. కిలో ధర రూ.350పైగా పలికింది. దాదాపు రెండు నెలల పాటు ధరలు స్తబ్దుగా కొనసాగాయి. పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా అధికంగా కోళ్ల మరణాలు సరఫరాపై ప్రభావం చూపాయి. ఇది ధరల పెరుగుదలకు దారితీసింది. అయితే, నెలాఖరు నాటికి చికెన్ కిలో చికెన్ ధర 190కి తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# నెదర్‌లాండ్స్‌లో కుప్పకూలిన సంకీర్ణ ప్రభుత్వం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: నెదర్‌లాండ్స్‌లో ప్రధాని మార్క్ రట్ సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. దేశంలోకి వలసల నిరోధంపై సంకీర్ణ కూటమిలోని నాలుగు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రధాని తప్పుకున్నారు. తాను రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వలసల విధానంపై ఏకాభిప్రాయం కోసం కొన్ని రోజులుగా పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. “మా మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఈసారి చర్చల్లోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. మరికాసేపట్లో నేను రాజీనామా చేస్తా” అని ఆయన పేర్కొన్నారు. తన రాజీనామా లేఖను శనివారం నెదర్‌లాండ్స్ రాజు విల్లెమ్-అలెక్సాండర్‌కు అందజేశారు. అధికారం చేపట్టిన ఏడాదికే సంకీర్ణం ప్రభుత్వం కూలిపోవడం గమనార్హం.



## సినిమాపిచ్చిలో పడిన విశాఖ సీఐ స్వర్ణలత..
# నోట్ల మార్పిడి కేసులో వెలుగులోకి విస్తుపోయే నిజాలు..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: విశాఖపట్టణం నోట్ల మార్పిడి కేసులో ఇద్దరు వ్యక్తులను బెదిరించి రూ. 12 లక్షలు వసూలు చేసిన ఏఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలతకు సంబంధించి పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సినిమాలపై ఇష్టం పెంచుకున్న ఆమె ‘ఏపీ 31’ పేరుతో రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గానూ నటిస్తోంది. ఆ చిత్రంలో భాగస్వామిగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం.రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఉపాధ్యక్షురాలు కూడా అయిన స్వర్ణలత ఆ మధ్య ఒకసారి టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిపై పంచ్ డైలాగ్స్‌తో విరుచుకుపడడం కూడా సినిమాల ప్రభావమేనని అంటున్నారు. తాజా కేసుకు సంబంధించి పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ కథనం ప్రకారం.. గాజువాకకు చెందిన విశ్రాంత నేవీ ఉద్యోగులు కొల్లి శ్రీను, శ్రీధర్‌లకు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వి.సూరిబాబు నోట్ల మార్పిడికి సంబంధించి ఆశ పెట్టాడు. రూ. 90 లక్షల విలువైన రూ. 500 నోట్లు ఇస్తే కోటి రూపాయల విలువైన రూ. 2 వేల నోట్లు ఇస్తామని, దీంతో రూ. 10 లక్షలు మిగులుతుందని ఆశ చూపాడు.అంతకుముందు సూరి ఎవరికో ఫోన్ చేయడంతో అతడే ఈ నాటకం ఆడాడని అనుమానించిన బాధితులు ఆ తర్వాతి రోజున డీసీపీ విద్యాసాగర్‌ను కలిసి ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులను అదుపులోకి తీసుకుని మూడు కేసులు నమోదు చేశారు. ఏ1గా సూరిని, ఏ4గా స్వర్ణలతను పేర్కొన్నారు. హెూంగార్డు శ్రీను, డ్రైవర్ మెహర్‌లను ఏ2, ఏ3లుగా చూపించారు. ఈ కేసులో స్వర్ణలతను అరెస్ట్ చేసిన వెంటనే వదిలిపెట్టాలంటూ ఒత్తిళ్లు వచ్చినట్టు తెలుస్తోంది.






సినిమాలపై ఆసక్తి పెంచుకున్న స్వర్ణలత ఇటీవల ఓ పాటకు డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాను తీయబోయే సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని ఓ ప్రజాప్రతినిధి చెప్పడంతో స్వర్ణలత ఓ కొరియోగ్రాఫర్‌ను కూడా నియమించుకుని ప్రాక్టీస్ చేస్తోంది.

ఈ క్రమంలో ఆమె హీరోయిన్‌గా ‘ఏపీ 31 నంబర్ మిస్సింగ్’ పేరుతో ఓ సినిమా నిర్మించేందుకు రంగం సిద్ధమైంది. ఇందులో ఆమెది పోలీసు పాత్రే. ఇటీవల ఈ సినిమా పోస్టర్ కూడా విడుదలైంది.

# పోర్న్ సీన్లలా సెక్స్ చేయాలని.. భార్యను బలవంతం.. . సీన్ కట్ చేస్తే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: కొందరు చూస్తే అమాయకంగా.. బుద్ధిమంతుల్లా కనిపిస్తారు. అయితే వారి నిజస్వరూపం మాత్రం ఇంటికి వెళ్ళగానే బయటపడుతుంది. ఆ శాడిజాన్ని మాత్రం కుటుంబ సభ్యులపై చూపిస్తుంటారు. తాజాగా ఇలాంటి ఘటన ఒకటి ఢిల్లీలో జరిగింది. పోర్న్ వీడియోలకు బాగా అడిక్ట్ అయిన.. ఓ ప్రబుద్ధుడు తన భార్యను అలాగే ప్రవర్తనలో మార్పులు రావడం ప్రారంభమయ్యాయి. క్రమేపీ శాడిస్టులా మారిపోయాడు. నిత్యం ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూస్తూ.. వాటికి అడిక్ట్ అయ్యి.. వాటిల్లో మాదిరిగా శృంగారంలో పాల్గొనాలంటూ భార్యను ఒత్తిడి చేసేవాడు. అంతటితో ఆగలేదు. ఆ అశ్లీల వీడియోలలో మహిళల మాదిరిగా దుస్తులు వేసుకోవాలని చెబుతూ టార్చర్ చేయసాగాడు.




తనతో సెక్స్ చేయాలంటూ వేధించేవాడు. అంతటితో ఆగకుండా అతడి శాడిజం మరింత పీక్స్‌కు చేరింది. ఇంతకీ అసలు చివరికి ఏం జరిగిందంటే..?

వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని ఈస్ట్ రోహ్తాష్ నగర్‌కు చెందిన ఓ యువకుడికి అదే ప్రాంతానికి చెందిన యువతితో 2020లో వివాహం జరిగింది. పెళ్లైన కొత్తలో అతడు.. అందరిలానే నార్మల్‌గా ఉన్నాడు. అయితే రానురానూ సదరు యువకుడికి అటు కొడుక్కి బుద్ధి చెప్పాల్సిన తల్లిదండ్రులు.. అతడికి వత్తాసు పలుకుతూ.. కోడల్ని ఇంకా వేధింపులకు గురి చేశారు. అదనపు కట్నం తీసుకురావాలంటూ కొట్టేవారు కూడా. దీంతో ఆ వేధింపులు తాళలేకపోయిన యువతి.. చివరికి పోలీసులను ఆశ్రయించింది. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఖాకీలు.. భర్త, అత్తమామలపై వివిధ సెక్షన్లలో కేసు నమోదు చేసి జైలుకు తరలించారు.

## బెంగాల్ పంచాయతీ ఎన్నికలు
# హింసాత్మకం.. 12 మంది మృతి


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. అధికార పార్టీ టీఎంసీ, ప్రతిపక్ష పార్టీ బీజేపీ కార్యకర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. బాంబు దాడులు, బుల్లెట్ల వర్షంతో రక్తపుటేరులు పారుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో చోటు చేసుకున్న ఘర్షణల్లో 12 మంది మృతి చెందారు. ఇందులో ఐదుగురు టీఎంసీ కార్యకర్తలు, ఒకరు బీజేపీ కార్యకర్త, మరొకరు సీపీఎం పార్టీకి చెందిన కార్యకర్త ఉన్నారు.



మిగతా ఐదుగురి వివరాలు తెలియాల్సి ఉంది.పంచాయతీ ఎన్నికలకు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 5.67 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే చాలా మంది ఓటు వేశారు. ఇక పంచాయతీ ఎన్నికల్లో 2.06 లక్షల మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 22 జిల్లాల్లోని 63,229 గ్రామ పంచాయతీలకు, 9,730 పంచాయతీ సమితిలకు, 20 జిల్లాల్లోని 928 జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు కొనసాగుతున్నాయి.

## అర్ధరాత్రి అడవిలో...
# తండ్రి శవం పక్కనే ఏడుస్తూనే చిన్నారి..

ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, జూలై 8: నిజామాబాద్‌లో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఓ మూడేళ్ల చిన్నారి రాత్రంతా అడవిలో తండ్రి శవం పక్కన ఏడ్చి ఏడ్చి నిద్రలోకి జారుకున్నాడు. అవును తండ్రితో కలిసి ఎంతో సంతోషంగా బంధువుల ఇంటికి వెళ్లిన ఆ చిన్నారి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయి కారడవిలో ఒంటరిగా మిగిలాడు. నాన్నకు ఏం జరిగిందో , తనవాళ్ళెవరూ కానరాక నాన్నకోసం ఏడుస్తూ అక్కడే నిద్రపోయాడు అభం శుభం తెలియని ఆ మూడేళ్ల చిన్నారి. అసలేం జరిగిందంటే..



జిల్లాలోని ఇందల్‌వాయి మండలం వెంగల్‌పాడ్‌కుక చెందిన మాలవత్ రెడ్డి తన మూడేళ్ల కుమారుడిని వెంటపెట్టుకుని కామారెడ్డి జిల్లా యాచారంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా సదాశివనగర్ మండలం దగ్గి అటవీప్రాంతంలో 44వ నంబరు జాతీయ రహదారి పక్కన బారికేడ్‌ను ఢీకొట్టింది. దీంతో తండ్రీకుమారులిద్దరూ రోడ్డు పక్కన పడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో తండ్రి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయం తెలియని బాలుడు తండ్రిని లేపేందుకు ప్రయత్నించి రోదిస్తూ అక్కడే నిద్రపోయాడు. మర్నాడు ఉదయం సమీపంలోని ఆలయానికి వచ్చిన పూజారి గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పొలంలో వరి నాట్లేసిన
# రాహుల్ ... ఫొటోలు వైరల్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: సామాన్యుల కష్టాలను తెలుసుకునేందుకు జనంలోకి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈసారి రైతులను కలుసుకున్నారు. పొలంలో పనిచేస్తున్న రైతులు, రైతు కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. శనివారం ఉదయం హిమాచల్ ప్రదేశ్ కు బయలుదేరిన రాహుల్ గాంధీ.. హర్యానాలోని సోనిపట్ లోని ఓ పొలం వద్ద కారు ఆపి దిగారు. పక్కనే పొలంలో నాట్లు వేస్తున్న రైతులను పలకరించారు. ఆపై వారితో కలిసి కాసేపు నాట్లు వేశారు. ట్రాక్టర్ ఎక్కి కాసేపు పొలం దున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు కూడగట్టేందుకు రాహుల్ ఇలా వివిధ వర్గాల ప్రజలను నేరుగా కలుస్తున్నారు.ఇటీవల బైక్ మెకానిక్ గా కరోల్ బాగ్ ఏరియాలోని ఓ మెకానిక్ షాపులో స్క్రూడైవర్, పానా చేతబట్టిన రాహుల్ గాంధీ.. అంతకుముందు లారీ డ్రైవర్లతో కలిసి రాత్రంతా ప్రయాణం చేసిన విషయం తెలిసిందే. తాజాగా



శనివారం హిమాచల్ ప్రదేశ్ లోని షిమ్లాలో ఉంటున్న సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను కలుసుకోవడానికి వెళుతూ మధ్యలో ఇలా రైతులను కలుసుకున్నారు. రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీ నుంచి సిమ్లా వరకు రాత్రంతా ట్రక్కులో ప్రయాణించారు.

## ఎరువు చల్లేందుకు ఏకంగా
# హెలికాప్టర్ కొన్నాడు..గ్రేట్ ....రైతన్నా...

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: పొలంలో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లు వాడుతున్నారు రైతులు. అయితే ఛత్తీస్‌గఢ్‌లోని కొండగావ్ జిల్లాకు చెందిన రైతు రాజారాం త్రిపాఠి తన వెయ్యి ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని పర్యవేక్షించేందుకు 7 కోట్ల రూపాయలు పెట్టి హెలికాప్టర్ కొంటున్నారు . హాలండ్‌కు చెందిన రాబిన్సన్ కంపెనీ ఆర్-44 మోడల్ హెలికాప్టర్‌ను ఇటీవల బుక్ చేసారు. పురుగు మందుల పిచికారీ, ఇతర వ్యవసాయ పనులకు అనుగుణంగా తయారు చేయించుకుంటున్నారు. రాజారాం ఇంగ్లండ్, జర్మనీలో పర్యటించినప్పుడు ఎరువుల పిచికారీకి హెలికాప్టర్ల వినియోగాన్ని చూశారు. తన కుమారుడిని అలాగే తమ్ముడిని ఉజ్జయినిలోని ఏవియేషన్ అకాడమీకి పంపి పైలెట్ శిక్షణ ఇప్పించనున్నారు. బస్తర్‌కు చెందిన వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రాజారాం 1998లో తన బ్యాంకు ఉద్యోగం వదిలేసి రైతుగా మారారు. ప్రస్తుతం బస్తర్, కొండగావ్ జిల్లాల్లో అత్యధికంగా తెల్లముస్లి, నల్ల మిరియాలు పండించడంతోపాటు హెర్బల్ సంస్థ ను నిర్వహిస్తున్నారు. 400 మంది గిరిజన కుటుంబాలతో వెయ్యి ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో నాలుగుసార్లు ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు. తన సంస్థ ద్వారా ఏడాదికి 25 కోట్ల రూపాయల టర్నోవర్ సాధిస్తున్నారు. యూరోప్, అమెరికా దేశాలకు నల్ల మిరియాలు ఎగుమతి చేస్తున్నారు.




# ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురి దుర్మరణం

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను గుడిహత్నూరు మండలం మేకలదండి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్టు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను, మృతదేహాలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# ఎంపీలో మరో దారుణం.. వ్యక్తితో బలవంతంగా పాదాలు నాకించిన ఫాల్తూగాడు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో మరో దారుణం జరిగింది. ఆదివాసీ వ్యక్తిపై మూత్ర విసర్జన సంఘటన మరువక ముందే అలాంటి తరహా అమానుష సంఘటన జరిగింది. ఒక వ్యక్తిని చెప్పుతో కొట్టడంతోపాటు బలవంతంగా పాదాన్ని నాకించారు . మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కదులుతున్న వాహనంలో ఒక వ్యక్తిపై మరో వ్యక్తి తొలుత చేతితో దాడి చేశాడు. ఆ తర్వాత చెప్పుతో అతడి ముఖంపై పలుసార్లు కొట్టాడు. తన కాలును నొక్కించుకున్నాడు. అంతటితో ఆగని అతడు బాధిత వ్యక్తితో తన పాదాన్ని నాకించాడు.

కాగా, శుక్రవారం ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో దబ్రా టౌన్‌కు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. బాధిత వ్యక్తి




మోహ్సిన్‌ను గోలు గుర్జార్, అతడి స్నేహితుడు కలిసి కొట్టినట్లు పోలీసులు తెలిపారు.

గోలు గుర్జార్ తన పాదాన్ని మోహ్సిన్‌తో నాకించాడని, వైరల్ అయిన ఈ వీడియో క్లిప్‌ను ఫోరెన్సిక్ పరీక్ష కోసం పంపినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

మరోవైపు ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మధ్యప్రదేశ్ హెూం మంత్రి నరోత్తమ్ మిశ్రా నిర్ధారించారు.

# మా రసాయనిక ఆయుధాలన్నీ ధ్వంసం చేశాం.. అమెరికా అధ్యక్షుడి ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8: తమ దేశంలో దశాబ్దాలుగా పోగుబడ్డ రసాయనిక ఆయుధాలన్నిటినీ ధ్వంసం చేశామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం ప్రకటించారు. మూడు దశాబ్దాల నాటి రసాయనిక ఆయుధాల ఒడంబడికకు కట్టుబడి వీటిని ధ్వంసం చేసినట్టు పేర్కొన్నారు. ఇది తమకు చాలా గర్వకారణమని, రసాయనిక ఆయుధాలు లేని ప్రపంచం దిశగా ఓ అడుగు వేశామని ఆయన పేర్కొన్నారు.అమెరికాలో బ్లూ గ్రాస్ ఆర్మీ డిపాట్‌లో నిల్వ ఉంచిన రసాయనిక ఆయుధాలను అధికారులు ఇటీవలే పూర్తిగా ధ్వంసం చేశారు. నాలుగేళ్ల పాటు శ్రమించి మొత్తం 500 టన్నుల ఆయుధాలను తొలగించారు. వీటిల్లో మస్టర్డ్ గ్యాస్, వీఎక్స్, సారీన్ నెర్వ్ రసాయనాలకు సంబంధించిన ఆయుధాలు ఉన్నాయి. కెమికల్ వెపన్స్ కన్వెన్షన్‌పై సంతకాలు చేసిన దేశాల్లో రసాయనిక ఆయుధాలు పూర్తిగా తొలగించిన చివరి దేశంగా ప్రస్తుతం అమెరికా నిలిచింది. అయితే, కొన్ని దేశాలు తమ వద్ద గోప్యంగా ఈ ఆయుధాలు నిల్వ చేసుకున్నట్టు సమాచారం. ఈ ఆయుధాల వినియోగంతో కలిగే దారుణాలు ఎలా ఉంటాయో మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచానికి తెలిసి వచ్చింది. అనంతరం, అనేక



దేశాలు తమ వద్ద ఉన్న కెమికల్ వెపన్స్ పూర్తిగా తొలగించేందుకు ఓ ఒడంబడిక కుదుర్చుకున్నాయి. కానీ, కొన్ని దేశాలు వీటి అభివృద్ధి కోసం పరిశోధనలు చేయడం, మరిన్ని ఆయుధాలను పోగేసుకోవడం చేశాయన్న ఆరోపణలు ఉన్నాయి.

హృదయాలను కొల్లగొడుతోన్న వయ్యారి..

## స్టైలీష్ లుక్‌లో మైమరపిస్తోన్న అతుల్య రవి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: తెలుగు తెరపై సందడి చేసిన తమిళ్ బ్యూటీ అతుల్య రవి.. ఇటీవలే టాలీవుడ్ ఇండస్ట్రీలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది ఈ ముద్దుగుమ్మ. 2017లో కాదల్ కన్ కట్టుదే సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అక్కడ దాదాపు ఓ డజనుకు పైగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ మీటర్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.





అందానికి కేరాఫ్ అడ్రస్..

## చీర కట్టులో కృతి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8:ఉప్పెన చిత్రంతో కథానాయకిగా పరిచయం అయింది అందాల తార కృతిశెట్టి. తర్వాత వచ్చిన శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు చిత్రాలతో ఆకట్టుకుంది. ఇటీవల కస్టడీ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ భామ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తాజాగా చీరలో ఈమె షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లును ఆకట్టుకుంటున్నాయి.

### చూసి మూర్వాలె.....




## నిషా కళ్ల చూపులతో మాయ... శ్రీలీల గ్లామర్ లుక్? ఫోజులు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8:ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ శ్రీలీల. చేతిలో డజనుకుపైగా చిత్రాలతో ఫుల్ బిజీగా ఉంది ఈ బ్యూటీ. పవన్ కళ్యాణ్ నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతోపాటు.. ఆదికేశవ, రామ్ పోతినేని మూవీ, గుంటూరు కారం చిత్రాల్లో నటిస్తోంది. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాలన్ని ఇప్పుడు సెట్స్ పై శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి.

## పోర్న్, కిస్సింగ్ . ఇప్పుడు పోల్ డ్యాన్స్.. రీల్స్‌కు కొత్త లొకేషన్ అంటున్న నెటిజన్లు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 8:
కొన్ని అసభ్యకర ఘటనలతో ఇటీవలే ఢిల్లీ మెట్రో తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అసభ్యకర చేష్టలు, ముద్దుసీన్లు, డ్యాన్స్




రీల్స్, ఘర్షణలు వంటి వీడియోలు చర్చకు దారితీశాయి. రైలు కోచుల్లో వీడియోలను రికార్డు చేయడాన్ని నిషేధిస్తూ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. చాలా మంది ప్రయాణికులు ఇప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.
తాజాగా మరో వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. మెట్రో రైలు కోచ్ లో ఇద్దరు మహిళలు పాత బాలీవుడ్ పాటకు 'పోల్ డ్యాన్స్' చేస్తూ హల్ చల్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఓ నెటిజన్ ట్విట్టర్ లో షేర్ చేస్తూ.. 'ఢిల్లీ మెట్రోలో పోర్న్, కిస్సింగ్, ఫైటింగ్ తర్వాత. తాజాగా పోల్ డ్యాన్స్' అని క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. దీన్ని చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'రీల్స్ తయారీదారులకు ఇదో కొత్త లొకేషన్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## అందం ఈమెను మనువాడిందేమో..

### గ్రీన్ డ్రెస్‌లో ఆహా అనిపిస్తున్న హనీ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: బాలయ్య వీరసింహారెడ్డి చిత్రంతో తెలుగు కుర్రాళ్ల మనసు దోచేసింది హనీ రోజ్. తెలుగులో ఈ వర్షం సాక్షిగా, ఆలయం వంటి చిత్రాల్లో తన అందం, అభినయంతో ఆకట్టుకుంది ఈ భామ. తెలుగు, తమిళంలో చిత్రాల్లో తనకుంటూ ఓ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.





## రాకేష్ మాస్టర్ భార్య పై దాడి... ఎందుకు..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: ప్రముఖ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ అకస్మాత్తుగా కన్నుమూసిన విషయం తెలిసిందే. విపరీతంగా మద్యం సేవించడంతో ఆయన అనారోగ్యానికి గురై మరణించారు. గతంలో కొరియోగ్రాఫర్ గా ఎన్నో సినిమాలకు పని చేశారు రాకేష్ మాస్టర్. ప్రభాస్, రవితేజ, మహేష్ బాబు, రామ్ పోతినేని లాంటి స్టార్ హీరోల సినిమాలకు కొరియో గ్రాఫర్‌గా పని చేశారు రాకేష్ మాస్టర్ అలాగే ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ కొరియోగ్రాఫర్స్ గా కొనసాగుతున్న శేఖర్ మాస్టర్, సత్యా మాస్టర్, జానీ మాస్టర్‌కు గురువు రాకేష్ మాస్టర్. కానీ కొంతకాలంగా ఆయన సినిమాలకు దూరంగా ఉంటూ.. పలు యూట్యూబ్ ఛానల్స్‌లో వీడియోలు చేస్తున్నారు. ఆయన మరణంతో ఒక్కసారిగా ఆయన అభిమానులు విషాదంలో మునిగిపోయారు. ఇదిలా ఉంటే తాజాగా రాకేష్ మాస్టర్ మూడో భార్యపై కొందరు మహిళలు దాడి చేశారు. ఓ యూట్యూబ్ ఛానెల్ విషయం అయి గొడవ జరిగిందని తెలుస్తోంది. లక్ష్మీ పై లల్లి అనే యూట్యూబర్, నెల్లూరుకు చెందిన భారతితోపాటు మరో ముగ్గురు కలిసి హైదరాబాద్ పంజాగుట్ట లో దాడి చేశారు.రాకేష్ మాస్టర్ కు చెందిన ఓ యూట్యూబ్ ఛానెల్ ను లక్ష్మీ లాకుందని.. ఇప్పుడు ఆయన చనిపోయిన తర్వాత రాకేష్ మాస్టర్ కుటుంబ సభ్యులు ఆ ఛానెల్ ను తిరిగి తీసుకునే క్రమంలో గొడవలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తన పై జరిగిన దాడి గురించి లక్ష్మీ స్పందిస్తూ.. నెల్లూరుకు చెందిన భారతి అనే మహిళ ఇదంతా చేయిస్తుందని. తనను చంపేందుకు లక్షరూపాయిలు సుపారీ కూడా ఇచ్చిందని.. పలు మార్లు చంపేస్తా అని బెదిరించిందని తెలిపింది.



## నేను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొడుకును..

## యాత్ర 2 మోషన్ పోస్టర్ రిలీజ్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: 2019లో ఎన్నికల సమయంలో వచ్చిన యాత్ర సినిమా మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాలో వైఎస్ పాత్రలో మలయాళ హీరో మమ్ముట్టి నటించారు. డైరెక్టర్ మహీ వి రాఘవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు ప్రస్తుతం ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కథ ఆధారంగా యాత్ర 2 సినిమాను రూపొందిస్తున్నారు.




ఇప్పటికే ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటిస్తూ టైటిల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఇక శనివారం యాత్ర 2 మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఒక నిమిషం పాటు ఉన్న ఆ వీడియోలో.. యానిమేటెడ్ జగన్ నడుస్తూ ఉంటే బ్యాగ్రౌండ్ వాయిస్ వస్తుంటుంది. 'నమస్తే బాబు.. నమస్తే అక్కయ్యా.. నమస్తే చెల్లెమ్మా నమస్తే.. నమస్తే ..' అంటూ ఆనాడు వైఎస్ మాట్లాడిన గొంతును మరోసారి ఈ వీడియోలో వినిపించారు డైరెక్టర్. ఇక ఆ తర్వాత.. "నేనెవరో ఇంకా ఈ ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ ఒక్కటి గుర్తుపెట్టుకోండి. నేను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొడుకుని. నేను విన్నాను నేను ఉన్నాను" అంటూ జగన్ వాయిస్ ఓవర్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమాకు ప్రాజెక్ట్ కె చిత్రానికి మ్యూజిక్ అందిస్తోన్న సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన మోషన్ పోస్టర్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. అంతేకాకుండా ఆ వీడియోలో వచ్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ బాగుంది.
ఈ సినిమాను %ఎ% సెల్యులాయిడ్స్, త్రీ ఆటమ్ లీవ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఇందులో వైఎస్ జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయనున్నారు. జగన్ పాదయాత్ర దగ్గర నుంచి సినిమా స్టార్ట్ అయ్యి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడంతో పూర్తవుతుందని గతంలో డైరెక్టర్ తెలిపారు.

## 'శ్రీమహా విష్ణు' అవతారంలో ప్రభాస్..!

### ప్రాజెక్ట్ కెలో అదిరిపోయే ట్వీస్ట్.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆదిపురుష్ సినిమా బోల్తా కొట్టింది. బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత కలెక్షన్స్ ను రాబట్టలేకపోయింది. దాంతో ప్రభాస్ ఫ్యాన్స్ అంతా ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న సలార్ అలాగే నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో రాబోతున్న ప్రాజెక్ట్ కె సినిమాలపై ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమాలపై వస్తున్న ప్రతీ న్యూస్.. ఆడియన్స్ లో ఆసక్తి రేపుతోంది. సైన్స్ ఫిక్షన్ కథాంశంతో రూపొందుతున్న ప్రాజెక్ట్ కెలో ప్రభాస్ పోషిస్తున్న పాత్ర గురించి ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
హాలీవుడ్ మార్వెల్ సినిమాల తరహా.. చెడుపై మంచి గెలుపు నేపథ్యంలో వస్తున్న ప్రాజెక్ట్ కెలో నాగ్ అశ్విన్.. టెక్నాలజీ, టైం ట్రావెల్, పురాణాలను చేర్చినట్లు తెలుస్తోంది. ఇందులో విష్ణు మూర్తి కలియుగ అవతారం.. కల్కిలా ప్రభాస్ కనిపించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. టెక్నాలజీని ఉపయోగించి ప్రభాస్ శత్రువులతో ఎలా పోరాడతాడని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా.. ఇప్పుడు పాన్ ఇండియాలో మోస్ట్ అవైటెడ్ సినిమాగా నిలిచింది. ఈ సినిమాలో దీపికా పదుకొనె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ, కమల్ హసన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.








## ఎరుపెక్కిన అందాలు.. మురిపిస్తున్న నుస్రత్ బరుచా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 8: ఎరుపెక్కిన అందాలతో పోరగాళ్లను నుస్రత్ బరుచా మురిపిస్తోంది. తాజా ఆమె షేర్ చేసిన పిక్స్ సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నాయి.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838